ఇన్‌స్పైర్ మనక్ పోటీలకు విద్యార్థుల ఎంపిక


విద్యార్థినికి సర్టిఫికెట్లను అందజేస్తున్న డీఎస్‌వో సిద్ధిరాంరెడ్డి

కామారెడ్డి, జులై 27 : జిల్లా కేంద్రంలోని సీఎస్ఐ పాఠశాలలో జపాన్ సకురా ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇందులో మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న ఇంటర్ విద్యార్థులు పాల్గొన్నారు. వీరికి పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ పరీక్షలో టీజీఎంఎస్ నిజాంసాగర్ విద్యార్థిని పూజిత రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపికైంది. గైడ్ టీచర్ సుల్తానాను డీఈవో రాజు, డీఎస్‌వో సిద్ధిరాంరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆమోస్, ఫిజికల్ సైన్స్ టీచర్ స్వర్ణలత, సాయిరెడ్డి, రిటైర్డ్ లెక్చరర్ ప్రభాకర్, జూనియర్ కళాశాల లెక్చరర్లు హరిత, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కంచర్లలో బోనాల ఊరేగింపు

బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న గ్రామస్తులు

భిక్కనూరు, జులై 27 : మండలంలోని కంచర్లలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో గ్రామదేవతలకు బోనాలను సమర్పించారు. ఆషాఢమాసాన్ని పురస్కరించుకొని మహిళలు బోనాలను అలంకరించి గ్రామంలో ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం గ్రామ దేవతలకు బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రా మస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గోలిలింగాలలో గ్రామ దేవతలకు పూజలు

నాగిరెడ్డిపేట, జులై 27: మండలంలోని గోలిలింగాల గ్రామంలో శనివారం దుర్గమ్మ, పోచమ్మ విగ్రహాలకు శనివారం అభిషేకాలు, నూతన వస్త్రాలంకరణ నిర్వహించారు. వేదపండితుడు దిగంబర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగాయి. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆదివారం బోనాల ఊరేగింపు ఉంటుందని మాజీ సర్పంచులు బిట్ల మురళి, బిట్ల శివకుమార్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు వెంకట్‌రెడ్డి, లింగంసేట్, బిట్ల శ్రీనివాస్, బిట్ల పండరి, సురేందర్, మోహన్‌రెడ్డి, గంగారాం,రామస్వామిగౌడ్, లింగంగౌడ్ పాల్గొన్నారు.

వైద్యసేవలు అభినందనీయం

బాన్సువాడ, జులై 27 : బాన్సువాడలోని సెవన్ హిల్స్ దవాఖాన వారు విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని ఎంఈవో నాగేశ్వర్‌రావు అన్నారు. పట్టణంలోని సిందూ హైస్కూల్‌లో సెవల్ హిల్స్ దవాఖాన ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఎండీ జనరల్ ఫిజిషియన్ డాక్టర్ వాగ్దేవి, జనరల్ సర్జన్ డాక్టర్ రవితేజ సీజన్ వ్యాధులపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జిన్న జగన్ పాల్గొన్నారు.

ముగిసిన వైద్య శిబిరం

లింగంపేట, జులై 27: లింగంపేటలోని పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరం శనివారంతో ముగిసినట్లు మండల వైద్యాధికారిణి హిమబిందు తెలిపారు. లింగంపేటలో జ్వరాలు ప్రబలినందున ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి ఐదు రోజులపాటు వైద్య సేవలు అందించామని అన్నారు. అధిక జ్వరంతో బాధపడుతున్న వారి నుంచి రక్త నమూనాలు సేకరించి పరీక్షించామని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వైద్య సిబ్బంది జ్వర సర్వే నిర్వహిస్తున్నారన్నారు. కూలర్లు, పాత టైర్లలో నిల్వ ఉన్న నీటిని పారబోయిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు శుభ్రత పాటించాలని సూచించారు.

ర్యాగింగ్ చేస్తే చర్యలు

బాన్సువాడలో మాట్లాడుతున్న మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి కుమారి భార్గవి

గాంధారిలో మాట్లాడుతున్న ఎల్లారెడ్డి కోర్టు న్యాయమూర్తి హారిక

బాన్సువాడ, జులై 27 : కళాశాలల్లో ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవని బాన్సువాడ మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి టీఎస్‌పీ కుమారి భార్గవి అన్నారు. బాన్సువాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల న్యాయసేవాధికార కమిటీ ఆధ్వర్యంలో శనివారం న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా జడ్జి కుమారి భార్గవి హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జడ్జి విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగం, బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణమూర్తి, అడ్వకేట్లు ఖలీల్, మోహన్ రెడ్డి, ఎస్సై జగన్నాథం, అధ్యాపకులు యాదాగౌడ్, తదితరులు ఉన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

గాంధారి, జులై 27: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎల్లారెడ్డి కోర్టు న్యాయమూర్తి హారిక అన్నారు. లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో గాంధారి ఆదర్శ పాఠశాలలో శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి హారిక మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశంలో కొత్త న్యాయచట్టాలు అమలులోకి వచ్చాయని, వాటిపై అందరికీ అవగాహన అవసరం అని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, చెడు వ్యసనాలను దూరంగా ఉండాలన్నారు. ఆమె పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో సదాశివనగర్ సీఐ సంతోష్, ఏఎస్సై గంగారాం, ప్రిన్సిపాల్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండ

అడ్మిషన్‌ను స్వీకరిస్తున్న పాఠశాల యాజమాన్యం

భిక్కనూరు, జులై 27 : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ డెడ్ కావడంతో అవయవ దానం చేసి మృతి చెందిన పెద్దమాల్లారెడ్డి వాసి మెట్టు ప్రవీణ్ కుటుంబానికి భిక్కనూరులోని విజ్ఞాన్ పాఠశాల యాజమాన్యం అండగా నిలిచింది. ప్రవీణ్ కుమార్తె ఉద్వితకు విజ్ఞాన్ పాఠశాలలో ఒకటి నుంచి పదో తరగతి వరకు ఉచితంగా విద్యను అందించనున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ విజయ భాస్కర్‌రెడ్డి తెలిపారు. పాఠశాల యాజమాన్యానికి ఇందుకు సహకరించిన సిద్ధరామ్వేర ట్రస్టు సభ్యులకు ప్రవీణ్ భార్య రేఖ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మెజీషియన్ సంతోష్, సురేశ్, రెడ్డి రవి, నరేశ్, రాజేందర్ పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్'ను విజయవంతం చేయాలి

బీబీపేట్, జులై 27 : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారం కోసం ఈ నెల 30న నిర్వహించే పంచాయతీ కార్మికుల 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్‌గౌడ్ అన్నారు. పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. నాయకులు రాజయ్య, మల్లేశం, రాజు, ప్రభాకర్, లావణ్య పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

చెక్కులను అందజేస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్

నస్రుల్లాబాద్, జులై 27 : నస్రుల్లాబాద్ మండలం మైలారం గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు ఏఎంసీ మాజీ చైర్మన్ పెర్క శ్రీనివాస్ శనివారం చెక్కులను అందజేశారు. అనంతరం మైలారం గ్రామానికి చెందిన శేఖర్ కొన్ని రోజుల క్రితం చికిత్స పొందడంతో ఆయనకు రూ.22 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాయిరాం యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు చంద్రాగౌడ్, మహేందర్, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు జగన్, భాస్కర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

టాపర్లకు సన్మానం

టాపర్లను సన్మానిస్తున్న కళాశాల సీఈవో జైపాల్ రెడ్డి

కామారెడ్డి, జులై 27 : తెలంగాణ యూనివర్సిటీ ప్రకటించిన ఫలితాల్లో ఎస్‌ఆర్‌కే కళాశాలలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను కళాశాల సీఈవో జైపాల్‌రెడ్డి శనివారం అభినందించి మెమెంటో, మెడల్స్‌ను బహూకరించి సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దత్తాత్రి, మధుసూదన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాల్ రెడ్డి, దత్తుకుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

బాన్సువాడ, జులై 27 : మండలంలోని కొత్తాబాది ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని బీజేపీ నాయకులు సూచించారు. వారు శనివారం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం ఎందుకు అందిండంలేదని ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీనివాస్, గంగారెడ్డి, శంకర్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

బాన్సువాడలో వనమహోత్సవం

బాన్సువాడ టౌన్, జులై 27 : వనమహోత్సవంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ బాలకల పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ గంగాధర్ మొక్కలు నాటారు. రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, పాఠశాల సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో భక్తుల పూజలు

నస్రుల్లాబాద్, జులై 27 : బీర్కూర్ మండలం తిమ్మాపూర్ శివారులోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలో శనివారం భక్తులు పూజలు చేశారు. ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా నారాయణవరానికి హేమాద్రి, వనిత దంపతులు ఆలయంలో కుమారుడికి తులాభారం చేశా రు. భవానీపేట్‌కు చెందిన వెంకట్‌గౌడ్ అన్నదానం నిర్వహించారు.

శిలాఫలకం ధ్వంసం

దుండగులు ధ్వంసం చేసిన శిలాఫలకం

మద్నూర్, జులై 27: మండలంలోని అంతాపూర్ గ్రామ సమీపంలో ఉన్న వాగుపై ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. మద్నూర్ నుంచి జుక్కల్ వెళ్లే ప్రధాన రహదారిలో గ్రామం వద్ద ఉన్న వాగుపై వంతెన నిర్మాణానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం మూడున్నర కోట్ల రూపాయలను మంజూరు చేసింది. దీంతో గత సంవత్సరం అక్టోబర్‌లో అప్పటి జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ప్రభుత్వం మారడంతో నిర్మా ణ పనులు రద్దయ్యాయి. కాగా గుర్తు తెలియని వ్యక్తులు శిలాఫలకాన్ని పగులగొట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడి వాగుపై వంతెన నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నేటి నుంచి రెండో సెమిస్టర్ ఆఫ్ లైన్ తరగతులు

కామారెడ్డి, జులై 27 : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టడీ సెంటర్ యూజీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఈ నెల 28వ తేదీ నుంచి 2వ సెమిస్టర్ ఆఫ్‌లైన్ తరగతులు నిర్వహించనున్నట్లు కళాశాల కోఆర్డినేటర్ రాజ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తరగతులు ఈ నెల 28న, ఆగస్టు 4వ తేదీ ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆప్షనల్ సబ్జెక్ట్ ఆగస్టు 1 నుంచి 18 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఎల్వోసీ చెక్కుల అందజేత

కామారెడ్డి/మాచారెడ్డి, జులై 27 : పట్టణంలోని 38వ వార్డు శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన పగడాల శంకర్ ఇటీవల ప్రమాదవశాత్తు పడడంతో తలలో రక్తం గడ్డకట్టి దవాఖాన పాలయ్యాడు. చికిత్స కోసం అతడి కుటుంబీకులు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని కలువగా శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో రూ.2.5 లక్షల ఎల్వోసీని అందజేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పాల్వంచ మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన నవదీప్ అనారోగ్యంతో బాధపడుతుండగా రూ.75 వేలు ఎల్వోసీని బాధిత కుటుంబానికి అందజేయాలని మాజీ సర్పంచ్ లింగారెడ్డికి అందజేశారు.

కమ్యూనిటీ మధ్యవర్తిత్వ వలంటీర్‌గా శ్రీనివాస్‌రెడ్డి

నిజాంసాగర్, జులై 27: నిజాంసాగర్, మహ్మద్‌నగర్ మండలాలకు కమ్యూనిటీ మధ్యవర్తిత్వ వలంటీర్‌గా డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డిని తెలంగాణ లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రతినిధులు నియమించారు. డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి డీఆర్‌ఎస్ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఆయనను ఎంపిక చేశారు.

పాఠశాలలో కోడిగుడ్ల మాయంపై విచారణ

పోసానిపేట్ పాఠశాలలో విచారణ చేపడుతున్న ఎంఈవో యోసెఫ్

రామారెడ్డి, జులై 26: మండలంలోని పోసానిపేట్ పాఠశాలలో హెచ్‌ఎం లంచ్ బాక్స్‌లో ప్రత్యక్షమైన కోడి గుడ్లపై విచారణ ప్రారంభమైంది. విద్యార్థులకు అందించే కోడిగుడ్లు హెచ్‌ఎం జ్యోష్ణదేవి లంచ్ బాక్స్‌లో ప్రత్యక్షమైన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఎంఈవో యోసెఫ్ శనివారం పాఠశాలను సందర్శించారు. కిచెన్‌ను పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో మాట్లాడారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఎంఈవో తెలిపారు. ఆయన వెంట కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ ఆనంద్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేశ్ ఉన్నారు.

విద్యార్థులను కొట్టిన అటెండర్‌పై కేసు నమోదు

ఎల్లారెడ్డి రూరల్, జులై 27: మద్యం మత్తులో విద్యార్థులను కొట్టిన ఘటనలో ఎల్లారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల అటెండర్ విఠల్‌పై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో కొందరు విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆడుకుంటున్నారు. అటెండర్ విఠల్ మద్యం మత్తులో వారిని కొట్టి గాయపరిచాడు. ఈ విషయమై పాఠశాల హెచ్‌ఎం రాజేశ్వర శర్మ ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

హైవేపై వాహనాల తనిఖీ

పెద్దకొడప్‌గల్, జులై 27: మండలంలోని బేగంపూర్ చౌరస్తా వద్ద 161హైవేపై శనివారం పోలీసుల వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మహేందర్ మాట్లాడుతూ.. వాహనదారులు అన్ని ధ్రువపత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించి, ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. పోలీసు సిబ్బంది రవి తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సిరిసిల్లా రోడ్ బ్రాంచి, స్టేషన్ రోడ్, కామారెడ్డి జిల్లా

స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిరిసిల్లా రోడ్ శాఖ కామారెడ్డి** అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 మరియు చట్టంలోని సెక్షన్ 13(2)తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత మరియు హామీదారుకు **22-05-2024 తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **22-05-2024 నాటికి రూ. 27,62,838/- (ఇరవై ఏడు లక్షల అరవై రెండు వేల ఎనిమిది వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నారు.
రుణగ్రహీత: శ్రీమతి అన్నబోయిన లక్ష్మి భర్త అన్నబోయిన రాజు, ఇం.నెం.3-67, ఉగ్రవాయి, కామారెడ్డి-503111
అకౌంట్ నెం. 40745981453, 40756472169, 41364589552

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **24-07-2024**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **22-05-2024 నాటికి రూ. 27,62,838/- (ఇరవై ఏడు లక్షల అరవై రెండు వేల ఎనిమిది వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే)** + ఏవైనా తదుపరిగా చెల్లించిన మొత్తాన్ని తగ్గించుకుని దానిపై వడ్డీ & వ్యయాలను కలిపి సదరు మొత్తం కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిరిసిల్లా రోడ్ శాఖ కామారెడ్డి జిల్లా** యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లో నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ

శ్రీమతి అన్నబోయిన లక్ష్మి భర్త రాజు పేరున కలిగి ఉండి, సేల్‌డీడ్ నెం.1238/2010 తేది: 08.03.2010 ప్రకారం, జి.పి భవానిపేట్ ఎమ్.పి మాచరెడ్డి రిజిస్ట్రేషన్ సబ్‌జిల్లా, దోమకొండ జడ్‌పి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా: నిజామాబాద్ పరిధిలో, కామారెడ్డి జిల్లా, మాచరెడ్డి మండలం, భవానిపేట్ గ్రామం వద్ద గల, సర్వే నెం.842లో, విస్తీర్ణం ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపు: 60'' అడుగులు, పడమర వైపు: 60'' అడుగులు మరియు తూర్పు నుండి పడమర: ఉత్తరం వైపు: 15' అడుగులు మరియు దక్షిణం వైపు: 15' అడుగులు మొత్తం ఏరియా 100 చ.గజాలు, ప్లింత్ ఏరియా: సెల్లార్: 216.82 చ.అ. మొదటి అంతస్తు: 635.62 చ.అ. గ్రౌండ్ ఫ్లోర్: 635.62 చ.అ. లో నిర్మించబడిన, ఇం.నెం.11-96 కలిగిన సెల్లార్‌తో ప్రస్తుతమున్న ఆర్‌సిసి రూఫ్డ్ నివాస భవనం (జి+1) అంతస్తులు యావత్తు, **సరిహద్దులు:** ఉత్తరం:మహేష్ మరియు పాపయ్య భూమి, దక్షిణం: రోడ్, తూర్పు: ఎన్.చెన్నయ్య యొక్క ఖాళీ ప్లాట్ మిగిలిన పోర్షన్, పడమర: లంబాడి సీతారాం ప్లాట్.

తేది: 24-07-2024, ప్రదేశం: కామారెడ్డి
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

సీపీఆర్‌తో ప్రాణాలను కాపాడవచ్చు

నిజాంసాగర్‌లో మాట్లాడుతున్న డాక్టర్ రోహిత్‌కుమార్

నిజాంసాగర్/బాన్సువాడ, జులై 27: గుండెపోటుకు గురైన వ్యక్తికి సీపీఆర్ చేస్తే ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని వైద్యులు సూచించారు. నిజాంసాగర్ మండల కార్యాలయం, బాన్సువాడ మాతా శిశు దవాఖానలో సీపీఆర్, సీజనల్ వ్యాధులపై శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడారు. సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిజాంసాగర్‌లో డాక్టర్ రోహిత్‌కుమార్, ఎంపీడీవో గంగాధర్, ఎంపీవో అనిత, బాన్సువాడలో దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, సీహెచ్‌వో దయానంద్, హెచ్‌ఈవో సాయిలు, ఫార్మాసిస్టు రమేశ్‌బాబు, హెల్త్ అసిస్టెంట్ రాంచందర్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వద్దు..

లింగంపేట, జులై 27: మండలంలో పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం వహించొద్దని ఎంపీడీవో నరేశ్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. నీరు నిల్వ ఉన్న గుంతల్లో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేయించాలని అన్నారు. పోల్కంపేటలో చేపడుతున్న పనులను ఎంపీడీవో పరిశీలించి రహదారికి ఇరువైపులా ఉన్న చెత్తను తొలగింపజేశారు.

నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి..

ఎల్లారెడ్డి రూరల్, జులై 27: ఇంటి పరిసరాల్లో, గుంతల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఆరోగ్య బోధకుడు దస్తీరాం ప్రజలకు సూచించారు. ఎల్లారెడ్డిలోని మైనార్టీ గురుకులం, సోషల్ వెల్ఫేర్, గండిమాసానిపేట్ జడ్పీహెచ్‌ఎస్‌లో సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్, శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపడుతున్న సిబ్బంది

లింగంపేట, జులై 27: లింగంపేటలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించినట్లు పంచాయతీ కార్యదర్శి శ్రవణ్‌కుమార్ శనివారం తెలిపారు. వారం రోజుల క్రితం కల్వర్టు తవ్వుతున్న సమయంలో పైప్ లైన్ పగిలిపోవడంతో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. శనివారం మిషన్ భగీరథ అధికారుల సహకారంతో పగిలిన పైపును తొలగించి నూతన పైప్ బిగించినట్లు తెలిపారు. ఆదివారం నుంచి తాగు నీటిని సరఫరా చేస్తామని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. పైప్‌లైన్ మరమ్మతు పనులను ఎంపీడీవో నరేశ్ పరిశీలించారు. పైపునకు మరమ్మతులు చేపట్టడంతో ప్రజలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

ఎల్లారెడ్డి బోనాల పండుగకు బిత్తిరి సత్తి

ఎల్లారెడ్డి/ ఎల్లారెడ్డి రూరల్, జులై 27: ఎల్లారెడ్డి పట్టణంలో నేడు ఆదివారం నిర్వహించనున్న బోనాల పండుగకు ప్రముఖ యాంకర్, కమెడియన్ బిత్తిరి సత్తి వస్తున్నారని స్థానిక నాయకులు శనివారం తెలిపారు. సత్తితోపాటు లల్లూ అన్న కూడా పండుగకు హాజరవుతారని పేర్కొన్నారు. బోనాలకు ప్రజలు తరలిరావాలని ఆలయ కమిటీ బాధ్యులు కోరారు.

బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు ఘన సన్మానం

గాంధారిలో బదిలీపై వెళ్తున్న ఎంపీవో, కార్యదర్శులను సన్మానిస్తున్న సిబ్బంది


పెద్దకొడప్‌గల్‌లో ఎస్సై కోనారెడ్డిని..

దోమకొండలో వైద్య సిబ్బందిని..

గాంధారి/ పెద్దకొడప్‌గల్/ నాగిరెడ్డిపేట/ దోమకొండ, జులై 27: గాంధారి మండలంలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఎంపీవో రాజ్‌కిరణ్‌రెడ్డితోపాటు 14 మంది పంచాయతీ కార్యదర్శులను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సన్మానించారు. ఎంపీడీవో రాజేశ్వర్ వారికి శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీవో లక్ష్మీనారాయణ, పీఆర్ ఏఈ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. పెద్దకొడప్‌గల్ ఎస్సైగా విధులు నిర్వహించి కామారెడ్డి ఎస్పీ కార్యాలయానికి బదిలీపై వెళ్తున్న కోనారెడ్డిని మండల నాయకులు, ప్రజలు శాలువా కప్పి సత్కరించారు. నాగిరెడ్డిపేట మండలంలోని ఆత్మకూర్ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపా ధ్యాయులు మేఘవర్ణ, ప్రసాద్, మొహీనుద్దీన్‌కు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తాండూర్ కాంప్లెక్స్ హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, ఆత్మకూర్ హెచ్‌ఎం జబీనా, ఉపాధ్యాయులు శ్రీనివాస్, విద్యాధర్, శివప్రసాద్, సునంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. దోమకొండలోని ప్రభు త్వ దవాఖాన బదిలీ అయిన డాక్టర్ పద్మావతి, స్టాఫ్‌నర్సు ప్రమీల, ఫార్మసిస్ట్ విమల, రేడియోగ్రాఫర్ శ్యామ్ కుమార్, ఎంఎన్‌వో శంకర్, భూలక్ష్మి, నర్సవ్వను డాక్టర్లు, సిబ్బంది సన్మానించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు

ప్రీ ప్రైమరీ స్కూల్స్‌గా అంగన్‌వాడీ కేంద్రాలు

మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కొమురవ్వ

బిచ్కుంద, జులై 27: అంగన్‌వాడీ కేంద్రాలు ప్రీ ప్రైమరీ స్కూల్స్‌గా దీటైన సేవలను అందిస్తున్నాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కొమురవ్వ అన్నారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేసే కార్యకర్తలతో బిచ్కుందలో శనివారం సెక్టార్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లోని మూడేండ్లలోపు చిన్నారులు ప్రీ స్కూల్స్‌కు వచ్చేలా చూడాలన్నారు. ఆరోగ్యలక్ష్మి భోజనాన్ని అందజేయాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ ఎస్సైగా మహేందర్

పెద్దకొడప్‌గల్, జులై 27:పెద్దకొడప్‌గల్ ఎస్సైగా ఎం.మహేందర్ శనివారం బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు.

నాగిరెడ్డిపేట పశువుల వైద్యాధికారిగా రవికుమార్..

బాధ్యతలను చేపడుతున్న డాక్టర్ రవికుమార్

నాగిరెడ్డిపేట, జులై27: నాగిరెడ్డిపేట మండల పశువైద్యాధికారిగా రవికుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన లింగంపేట మండల పశువైద్యాధికారిగా పనిచేశారు. ప్రస్తుతం ఆయనకు పూర్తిబాధ్యతలను అప్పగించారు. ఆయనకు సిబ్బంది అభినందనలు తెలిపారు. తాండూర్ సబ్‌సెంటర్‌లో జూనియర్ వెటర్నరీ అధికారిగా అరుణ్‌కుమార్ బాధ్యతలను చేపట్టారు. ఆయన సిద్దిపేట జిల్లా నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చాడని సిబ్బంది తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

ప్లాట్స్ అమ్మబడును
★నిజామాబాద్ మారుతినగర్ వెనుక, న్యూ హౌసింగ్ బోర్డ్ ఎదురుగా, లే అవుట్ ఈస్ట్ ఫేస్ 312 గజాలు మరియు వెస్ట్ ఫేస్ 306 గజాల గల 2 ప్లాట్లు అమ్మబడును. సెల్: 94937 11066
NTZ-340178

WANTED
★WANTED HOME TUITION TEACHER for 1st and 3rd Class Students in Nizamabad Town Contact No: 8793032690
NTZ-340199

CHANGE OF NAME
★I, BOJJA LAHARI R/o.H.No. 3-9-67, Pedda Bazar, Armoor, Dist. Nizamabad I have Changed my surname/Name as BOJJA DIVYA
NTZ-340223

CHANGE OF NAME
★I, MAMIDI SHYAMALA R/o. H.No.1-1-5/25/19, Balaji enclaves, Mahalaxmi Colony, Armoor, Nizamabad. I have Changed my surname/Name as MANDAPALLY SYAMALA
NTZ-340223

CHANGE OF NAME
★I, MAMIDI SATYANARAYANA R/o. H.No.1-1-5/25/19, Balaji enclaves, Maha laxmi Colony, Armoor, Nizamabad. I have Changed my surname/Name as MANDAPALLY SATYANARAYANA GOUD
NTZ-340224

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.